# అన్నమంతా పట్టుకు చూడాలా?

## 1

మారాఘవ అభిరుచులు గొప్పగా కన్పించేవి, రాఘవ గురువులే తను శిష్యుని మెచ్చారు, పరిశుభ్రత, నిజాయితీ, కుశాగ్రబుద్ధీ. నూత్న యవ్వనం తెచ్చిన ఆకర్షణ గమనించి, సంబంధాలు చూపారు,

నేనెవరికి బుణపడిలేను. అన్నాడట వాళ్ళకు సరిగా అర్థంగాలేదు సహాయ సంపత్తి అందలేదని చెప్పాడన్నమాట థీసిస్ తప్పువడదామంటే వంనువడలేదు ప్రాక్టికల్స్ రిజల్ట్సు తిన్నగా వచ్చాయి రికార్డ్ నోట్ అండ్ పెయిర్ అని రాయించుకున్నది కాండక్ట గుడ్ అన్నాడు ప్రిన్సిపాల్, డాక్టరేట్ యిచ్చేముందు, పానెల్లో వున్న విదేశీ ఆచార్యులే భేష్! భేష్! అన్నారుట లైవా నల్లేరు మీద బండి రీతిగా జరిగి పోయింది,

లోతుగా చదివాడు తడుముకోకండా జవాబులిచ్చాడు అన్నారు, ఆచార్య బిరుదు ప్రదానం జరిగింది.

ఆవేడి మీదే పరిశోధన మొదలేట్టాడు బిఎ ఆర్ సి నించి తనకావలసినవి అవలీలగా తెచ్చేసుకుంటుండగా, ఒక విదేశీ ప్రొఫెసర్, భారతీయుడే అక్కడి కెళ్ళాడు ఉద్యోగరీత్యా చూశారు రాఘవని రాఘవ వీడినీ వాడినీ చూసి ముచ్చట పడ్డాడు,

ఇక్కడ నీకు కావాలసినపరికరాలు, సరంజామా అందు బాటులో లేవు మిస్టర్ నువ్వు విదేశంరా నీఅక్కడ కావలసి

వన్నీ అఘమేఘాలమీద అందుబాటులో వుంచుతాము అం దిస్తాము, అని ఆశపెట్టాడు,

తాను వెళ్తానే అసిస్టెంట్ రిసెర్చ్ ఆఫీసర్‌గా ఆర్డర్స్ పంపాడు, విజిటింగ్ ప్రొఫెసర్ సేమిత్రి.

రథసప్తమినాడు పాలు పొంగినట్టు మా అందరి గుం డెలూ పొంగాయి.

విదేశం వెళ్ళి జాబ్‌లో చేరిన రాఘవ తన ఆశయం నెర వేర్చుకోవాలని, పరిచయస్థులతో దయగా స్నేహంగా ఉంటూ పేరూ, ప్రఖ్యాతీ మనీ గడిస్తుండగా. పాకిస్తాన్ తనలో కొంత భాగాన్నీ కాలనీగా ట్రీట్ చేయసాగింది. రాజభాష ఉర్దూ, విశ్వకళా పరిషత్తులో గూడా బోధన ఉర్దూలోనే జరగాలని. ఆజ్ఞ దాని పేరు చట్టం, కాలనీగా ట్రీట్ చేయబడటం ఇష్టం లేక బంగారమంటి వంగభాషను కించపరచలేక తూర్పు పాకీస్తాన్ తిరుగుబాటు చేసింది, దాంతో సివిల్‌వార్ మొదలై యింది.

రాఘవ గూడా చిన్న సైజు సివిల్‌వార్లోయిరుక్కున్నాడు జాబ్ చూపించి పిలిపించుకున్న ఆచార్య సౌమిత్రి కాంట్రాక్టు ముగిసిందనీ, కొత్తనిబంధనం ననుసరించి షళ్లా కాంట్రాక్టు వ్రాస్తేనే ఉద్యోగం వస్తుంది, లేకపోతే లేనట్టే అని తేల్చాడు.

కొత్తనిబంధనలలో ఒకటి తనకూతుర్ని పెళ్లాడటం, రెండు పేపర్లు రిలీజ్ చేయటానికి ఉదారంగా పేపర్ తయారు చేయటం.

యేమి చేయాలా? మరో జాబ్ చూసుకోవాలా అని మథన పడుతుండగా ఒకమ్మాయి రాఘవ నాదుకుని లాభాలు చూపు తున్నట్టు శాంబరీ విద్య ప్రయోగించింది. కోటీశ్వరివని జాలం విసిరింది. యేదో జాబ్ ధగ ధగా వెలిగిస్తున్నట్టు భ్రమ కల్పించింది.

ఇన్నాళ్ళూ సైన్సు ప్రయోగాలలో తలమున్కలైన రాఘవకి జనరల్‌నాలెడ్జ్ అంతగా అలవడక కోటీశ్వరిని పెళ్లాడాడు.

ఇంటికి వార్త విస్త్రిం[తీపరికరం ద్వారా వచ్చింది. రాఘవ గురువులకున్నట్టే మాకు రాఘవ మీద మంచి అభి ప్రాయమున్నది. కోటీశ్వరి వండర్‌పుల్‌వుమన్ అని వూహించాము,

మెల్లిగా ఒడిదుడుకులకీ తట్టుకుని, గతుకు నేలలు దాటి యెలాగైతేనే ఒడ్డెక్కాడు రాఘవ, స్తోమత వచ్చిందని, విదేశం చూడరమ్మని మీకు ఆహ్వానం పంపాడు రాఘవ,

2

అప్పుడు కథమంచి రసకందాయంలో పడింది. మిసెస్ రాఘవని గొప్పగా వూహిస్తూ గమ్యం చేరాము,

మొదటి అలవాటు చూస్తే అందంగా [డెస్‌చేసుకోదు. రెండవది గమనిస్తే యేదో ఒకసలహాయిస్తూనే ఉంటుంది యెప్పుడూ సలహాయిచ్చేవాడికి నువ్వు సలహాయివ్వాల్సి ఉంటుంది అనే అంగ్లసామెత ఉన్నది,

బాలకుమారిలాగా గుడ్డలేసుకుని, అమాయికలాగా నవ్వు తుంది. రోమాంటిక్ అనిపించుకోవాలనే ఐడియా ఉన్నట్లు మాట్లాడుతుంది.

మెల్లిగా సుందరపరిసర ప్రదేశాలు, చూడదగిన చోట్లూ వినోదయాత్రలు చేస్తున్నాము.

తానే గైడ్ నన్నట్లు అభినయిస్తు వూహా విశదీకరించింది ప్రొఫెసర్ రాఘవని కండక్ట్ చేస్తున్నా చూడమంటుంది. వాడు వినిపించుకోకపోతే దూరంగా నిలబడి మీరు మీరు ఒకటి నూనే నువ్వులు ఒకటి తెలికలవాడే వేరు అన్నట్టు మాట్లాడుతుంది.

కొంచెం సేపు విశ్రాంతిగా కూచున్నాము ఐస్‌క్రీమ్ తెప్పించాడు రాఘవ చప్పరిస్తు అడిగాను.

యేం జాబ్ చేస్తున్నది రాఘవ్! సెలవు పెట్టిందా?

లేదు, జాబ్‌కిటిలోదకాలిచ్చింది. పై అధికారి మర్యాదస్తుడుగాడట అసభ్యంగా ప్రవర్తించాడట స్త్రీని సోదరిగా చూడాలని తెలియదుట వాడికి కలాపం మొదలెట్టాడుట మానేసింది, కట్టించి వాడిని మరోటి చూసుకోలేదు, అన్నాడు.

ఆహా! యేదో డిగ్రీకోసం తాపత్రయం పెంచుకుని ప్రైవేట్‌గా పరీక్షరాసే లాంగ్వేజ్ తీసుకుని చదువుతున్నదని వ్రాశావు డిగ్రీయేమైంది?

చెట్టెక్కింది పరీక్షలు వ్రాసే హాల్లోకూచుని పరీక్షపేపర్లు ఆన్సర్ చేయమంటే ఇంటో కూచుని వ్రాస్తానన్నది. ఈమెతో

వారు యేకీభవించక అనుమతివ్వలేదు. డిగ్రీలా చేసుకున్నారు. అన్నాడు నవ్వుతూ,

ఇంటికి వచ్చాము రాత్రికి రాఘవ ఫ్రెండ్ భోజనానికి రమ్మని ఆహ్వానించాడు స్వయంగా.

మీవాళ్లను తప్పక తేవాలి, అన్నాడు.

రాత్రి యెనిమిదింటికి బయలుదేరుతున్నాము. కోటీశ్వరి అలంకరించుకోలేదు.

నేనురాను అన్నది రాఘవ నచ్చచెప్పబోయాడు నిమిషంలో గంగానమ్మలాగా జుట్టంతా చీకిరి బికిరి చేసుకుని, పెట్టీకోట్‌తో గెంతుతూ యేకబిగిన అరిచియేడిచి మూర్ఛబోయింది.

ఆమెకు శీతలోపచారాలు చేసి, పూరడించాడు భర్త మేము బయలుదేరేప్పటికి తొమ్మిదైంది కోటీశ్వరి రానేలేదు. మూడంకెవేసి పడుకుని మూలగసాగింది తలకువాసిన గట్టలేదే అనుకున్నా.

మంచి నిగ్రహం చూపుతూ ఒక వారం గడిపాము, సోఫాలో కూచుని ఒకమాస పత్రిక తిరగేసి చూశాను స్త్రీల రచనల్లో యి ఒకకథ బాగుంటే చదువుతున్నా.

పిల్లిలాగా వచ్చి ప్రక్కనకూచుని యేదో పాడసాగింది, నవ్వుతానేమోనని, శావ్యంగా లేచి గాత్రం వినలేక, తప్పులు వినలేక. వినికిడియంత్రం ఆఫ్‌చేసేశా దేవుడు చెవుడెందుకు ప్రసాదించాడో ఆనాడు తెలిసివచ్చింది.

చూసిపాడుతున్న పుస్తకం మూసి పెద్దగా నవ్వుతూ అన్నది కోటీశ్వరి.

నేను హిందువును ఇది రామాయణం నేను ఇంగ్లీషులోకి తర్జుమాచేశాను బావుందా? నావాయిస్ స్వీటువాయిస్ కదూ?

అవునుగానీ కోటీ తర్జుమా చేసేప్పుడు సరియైన పదాలు గుర్తు రాలేదేమో. ఒరిజినల్‌రామాయణమ్ యెవరిది చదివావూ? యెవరైనా ప్రొఫెసర్‌కి భాషా జ్ఞానం గలవాడికి చూపాలేమో. పబ్లిష్ చేయించుకోవాలిగా, నీకు రామాయణంలో పాత్రల మధ్య బాంధవ్యం సరిగా గుర్తురాలేదేమో? అన్నా మృదువుగా వికసించిన మొహంతో అన్నది కోటీ.

తులసీదాస్ రామచరిత మానస ఇంగ్లీష్‌లోకి తర్జుమ అయింది చదివి నాస్వంతమాటల్లో కంపోజు చేశాను. అన్నది గర్వంగా

మరి అలా గజిబిజిగా కంపోజు చేశావేం? రాముడు జనకుని నస్‌గాడు సనిన్లా హనుమ సీతాదేవి భక్తుడు రామునికి బంటు మనమడుగాడు యిద్దరికీ వాలిసుగ్రీవులు హాఫ్ బ్రదర్స్ తండ్రీకొడుకులుగాదు. కుంభకర్ణుడు రావణుని పెద్దతమ్ముడు. పెద్దకొడుక్కాదు.

"సరేదిద్దుతాగానీ. నిన్నేమని పిలవాలీ?" అన్నది నిర్వి చారంగా తప్పులు పోయినయ్యని పకిలేదు, చింపాంజీ!" అని పిలవాలి అన్నా నవ్వకుండా అదేంపేరు? అనడిగింది విరగబడి నవ్వుతూ పేరుదగాది బాంధవ్యం, ఇతరులడిగితే నాపబ్బీ అలాగే చెపుతాడు చింపాంజీ అవుతుంది అని అంటే అవి మరన్నటం లాగావుండాలని ఆయన అయిడియా. వ్రతి హజ్ బెండ్ మదరూ చింపాంజీయే అవుతుంది కోడలికి హజ్‌బెండ్‌మో

గోరిల్లాలాగా మెంటాలిటీతో కనపడతాడు, అన్నా అర్థమ యిందో లేదోగాని చాలాసేపు నవ్వింది.

వచ్చి మూడు నెలలు కావస్తున్నది. అతిధిగా బంధువుగా మూడు నెలలకంటె వుండరాదు వుండదలిస్తే ఎక్స్‌టెషన్ తెచ్చు కోవాలి ఆఫీసుకెళ్లాలి దానికోసం రాఘవకి టైం లేదు.

దీపాలు వెలిగాయి హాలులో సోఫాలోకూచుని టివి చూస్తు న్నాము. కోటీశ్వరి హెవీమేకప్ చేసుకుని అదాత్తుగా వచ్చి మధ్యనిలబడి డాన్సు చేయసాగింది. ఒంటికతికివున్న సన్నని డ్రెస్ అవీ రెండుపీలికలే కోటీశ్వరి పొడగరి అయిదడుగుల యెనిమిది అంగుళాలుంటుంది. పన్నం చామనచాయ కాలు శివునిలాగా నిటారుగాయెత్తితే దీవంతాకింది.

రాఘవలేచి బిల్స్ జేబులోంచి తీసి ఆమె చిన్ని దుస్తు లలో దూర్చాడు.

అది ఇంకా ఆపే డాన్స్ అన్నాడు,

మేముగూడా బిల్స్‌తీసి ఆమె చిట్టి రవికలోనూ బికినీ లోనూ దూర్చివచ్చి కూచున్నాము స్ట్రిప్‌టీజ్ గూడా నేర్పిం దేమోనని చూస్తున్నా డాన్సు చేయలేకపోతున్నది యెగరలేక పోతున్నది. స్టెప్పు పడటంలేదు చెమటలు పట్టి నేలకూలింది కోటీ రాఘవ లేవదీసి బెడ్‌రూమ్‌లోకి మోసుకెళ్ళాడు.

మూడో నాటికి కోలుకున్నది టైమ్‌లేదని ఉయ్యాల జంపాల రైలు చూడరమ్మని తీసికెళ్లాడు రాఘవ టికెట్ కొని రైలుపెట్టెలో కూచున్నాము వూగుతూపోతూ రకీమని కొట్టు

కోగానే వక్కనే వున్న ఫాదరిల్లాను వాటెసుకున్నది కోటీశ్వరి అంతలోనే వదిలేసి సిగ్గభినయిస్తూ నవ్వింది.

కాకి కామంటే ధడుసుకుని భయంగల బ్రెరెపోయి బావ గార్ని కౌగిలించుకున్నదిట. అని నేను నవ్వాను.

యేమంటున్నది చింపాంజీ? అనడిగింది భర్తని వాడునేనున్న దానిని ఇంగ్లీషులోకి అనువదించలేక పెద్దగా నవ్వసాగాడు,

గడువై పోయింది. ఇంటిముఖం వట్టాము, విమానా శ్రయం చేరాలి దోవపొడుగునా, కోటీశ్వరి తన యెడమ చేతి బొటనవేలితో దోవచూపుతూనేవున్నది, అడ్డచారలవి రంగు రంగులవు వున్న స్వెట్టరూ పాంటూ. ప్లేన్‌లో యేలాకూచోవాలో యెలాబెల్ట్‌బిగించుకోవాలో వివరిస్తూ వున్నది.

పోర్ట్‌లోదిగాము రాఘవ సూటికేసెస్ తీసి తొపుడు బండీలో పెట్టి నెట్టు కెళ్తున్నాడు.

డార్లింగ్! డార్లింగ్! అనిపిలుస్తూ సీతాదేవి రామునికి లేడిని చూపుతున్న భంగిమలో యేదో కువకువలాడునే వున్న టైమ్ దగ్గర పడిందని ఎనౌన్స్ చేశారు, చెకింగ్ రూమ్‌లోకి కెళ్లాలి లేచాము.

కోటీశ్వరిని గురించి నీ అభిప్రాయమేమిటి? యెలా ఇంప్రెస్ అయినావు అని నవ్వుతూ కల్మషం లేకుండా అడి గాడు రాఘవ.

ఆమె సైకియాట్రిస్ట్‌ను కన్సల్ట్ చేస్తూ వుండాలేమో. అలాంటి అభిప్రాయం కలిగించింది డియర్! గుడ్ బై టా,టా, అని చెయ్యూపుతూ చెకింగ్ రూమ్‌లోకి దారితీశాను తక్కిన ప్రయాణీకులు నెట్టుతున్నారు,